మానవతావాది, పద్మవిభూషణ్

# ఆచార్య కొత్త సచ్చిదానందమూర్తి

ప్రసంగాలు, వ్యాసాల అనువాద సంకలనం

సంపాదకులు

'పద్మభూషణ్, పురస్కార గ్రహీత

ఆచార్య **యార్లగడ్డ లక్ష్మీప్రసాద్**

అనువాదకులు

ఆచార్య **రాజేష్, సి. జంపాల, కొత్త కృష్ణ,**

ఆచార్య **కొత్త రమేష్, డా. కె. సురేంద్ర**

ఎమెస్కో

# విషయసూచిక


1. తత్త్వవేత్తలకు సంబంధించి కొన్ని కార్యాలు 13

2. భారతదేశంలో తాత్విక చింతన 19

3. తత్వశాస్త్రం ఒక జీవన నమ్మకం 36

4. వేదాంతదృష్టి 49

5. భారతదేశంలో సమకాలిక ఆధ్యాత్మిక స్థితి 63

6. శాంతి అనుసంధానత – హిందూ దృక్పథం
నుండి దాని ఆధ్యాత్మిక రూపం 84

7. చరిత్ర, చారిత్రక స్పృహ, విముక్తి 92

8. గాంధీ సైద్ధాంతిక దృష్టి కోణంపై కొన్ని ఆలోచనలు 103

9. గాంధీ సిద్ధాంతం, ఆచరణ, సామాజిక ప్రభావం –
దాని సమకాలిక ఉపయుక్తత 111

10. గాంధీ తత్త్వం 128

ప్రొఫెసర్ కొత్త సచ్చిదానందమూర్తి గురించి...
– ప్రఖ్యాత జర్నలిస్ట్ శ్రీ ''నార్ల వారి మాట'' 158

**అనుబంధము**

a) కొన్ని పేపరు క్లిప్పింగ్‌లు 160

b) ఫోటోలు 166

# 1. తత్త్వవేత్తలకు సంబంధించి కొన్ని కార్యాలు

భారతదేశంలో కొంతమంది తత్త్వవేత్తలు భారతీయ ప్రాచీన తత్త్వవేత్తల రచనలను అనువదించి వ్యాఖ్యానిస్తున్నారు. వారిలో కొంతమంది వారి రచనలపై తులనాత్మక, విమర్శనాత్మక అధ్యయనాలు చేస్తున్నారు. మిగతా వారు ఆధునిక పాశ్చాత్య తత్త్వవేత్తల రచనలపై ఇటువంటి అధ్యయనాలు చేస్తున్నారు. అయినప్పటికి మిగతా వారిలో కొందరు ఆధునిక భారతీయ మత మరియు రాజకీయ వ్యక్తిత్వం గల వారి ఆలోచనలలోను, ఒకరిద్దరు విద్యా సంబంధ ఆలోచనలలోను నిమగ్నులై ఉన్నారు. కొంతమంది వివిధ తత్త్వాల భావాలను సంశ్లేషణ చేయటానికి ప్రయత్నిస్తున్నారు. అతి తక్కువ మంది సమస్యలను స్వతంత్రంగా విశ్లేషించటానికి లేదా స్వయం సిద్ధాంతాల నిర్మాణానికి కృషి చేస్తున్నారు. ఇవన్నీ తప్పనిసరిగా కొనసాగించాల్సిన కార్యాలే. వీటికి అదనంగా, మనలో కొంతమంది అన్యమైనవి చేయటానికి ప్రయత్నించాలి, దానికి కారణం, అదనంగా జ్ఞానం మరింత వాఖ్యానించ దగినంతగా అభివృద్ధి చెందుతుంది, జీవన పరిస్థితులలో జరుగుతున్న మార్పులు, ప్రపంచ వ్యాప్తంగా సమాజాలలో అభివృద్ధి చెందిన ఉద్విగ్న/ఉద్రిక్తత, పరస్పర విరుద్ధ (ప్రతికూల) పరిస్థితులు. మనలో కొంతమంది ఇటువంటి వాటిని ఈ వరకే చేస్తున్నట్లయితే, వాటిని మరింత తీవ్రంగా/లోతుగా కొనసాగించవచ్చు అనటానికి ఇది ఒక సంకేతం, సూచన.

## I. అధిభౌతిక సిద్ధాంతం, శాస్త్రం, చర్య :

షడ్దర్శనాలలో, (ఆరు హైందవ తాత్విక దర్శనాలు/పద్ధతులు), ముఖ్యంగా ఒక రూపంలో గాని మరో విధంగా గాని ఉన్న వేదాంత పరిధిలో మరింత కృషి జరగవలసి ఉన్నదని లేదా మరింత అధ్యయనం జరుపవలసి ఉన్నదని ఇటీవలి అవలోకనలు బహిరంగ పరిచాయి. మొదటగా, దీనిలో చేసిన కృషిలో శాస్త్ర సాంకేతిక రంగాలలో జరిగిన అభివృద్ధిని పరిగణనలోనికి తీసుకోలేదు. ఎవరైతే అధి భౌతిక శాస్త్రం, శాస్త్ర సాంకేతికతల అర్థాన్ని గురించి కనుక్కొంటారో అటువంటి వారికే నిరపేక్షయథార్థ జ్ఞానాన్ని పొందే అవకాశం ఉందని ఉపనిషత్తులు నొక్కి వక్కాణించాయి, 'వేదాంత